సాక్షి
విశాఖపట్నం
గురువారం । 2 । ఫిబ్రవరి । 2023



3 ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే సీఎం జగన్ లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ అన్నారు. 18లో



త్వరలో రేషన్‌లో చిరుధాన్యాలు

రేషన్ డిపోల ద్వారా రాగులు, జొన్నలు పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు మంత్రి కారుమూరి తెలిపారు. 18లో

83.29% పింఛన్ల పంపిణీ



వైఎస్సార్ పింఛన్ కానుకను తొలి రోజు 83.29 శాతం మంది లబ్ధిదారులకు వలంటీర్లు పంపిణీ చేశారు. 18లో

కొత్తగా.. పూర్ణామార్కెట్





కౌన్సిల్ సమావేశానికి హాజరైన సభ్యులు, చిత్రంలో ఎమ్మెల్సీలు వంశీకృష్ణ, కల్యాణి, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి, నాగిరెడ్డి, మాట్లాడుతున్న మేయర్ హరి వెంకట కుమారి

- జీవీఎంసీ నిధులతోనే మెరుగులు
- ముడసర్లోవ పార్కుకు మంచి రోజులు
- పీపీపీ పద్ధతిలో అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్
- జీ–20 సదస్సుకు నగర సుందరీకరణ
- రూ.45 కోట్లతో పనులకు ఆమోదం
- 119 అంశాలకు ఆమోదం.. ఒకటి పెండింగ్
- ఆరు గంటల పాటు సాగిన కౌన్సిల్ సమావేశం

దాబాగార్డెన్స్: జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం బుధవారం ప్రధాన కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో జరిగింది. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 15 సాధారణ అంశాలు, 89 సప్లిమెంటరీ అంశాలు, 16 అంశాలతో టేబుల్ అజెండా సభ్యుల ముందుకొచ్చింది. జీవీఎంసీ ఉద్యానవన శాఖలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న హార్టికల్చరిస్ట్‌ల వేతనాలు పెంచాలన్న అంశాన్ని సభ్యులు వాయిదా వేశారు. మిగిలిన 119 అంశాలను సభ్యులు ఆమోదించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్(పూర్ణా మార్కెట్)ను పబ్లిక్ ప్రైవేట్ పద్ధతిలో కాకుండా జీవీఎంసీ నిధులతోనే పునర్నిర్మాణం చేసేందుకు సభ్యులు ఆమోదించారు. అందుకు అవసరమైన డీపీఆర్ తయారీ, ఎండ్ టు ఎండ్ సపోర్ట్, నిర్మాణ దశలో ప్రాజెక్ట్ మానిటరింగ్ కోసం రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ పిలిచేందుకు సభ్యులు అనుమతి తెలిపారు. ఇటీవల మరణించిన బీజేపీ సీనియ ర్ నేత పీవీ చలపతిరావు, విశాఖ డెయిరీ దివంగత చైర్మన్ ఆడారి తులసీరావు, మాజీ కార్పొరేటర్ మరడా అప్పారావుకు సభ్యులు శ్రద్ధాంజలి ఘటించారు.

థీమ్ పార్కుగా ముడసర్లోవ పార్కు

ముడసర్లోవ పార్కును పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు సభ్యులు ఆమోదం తెలిపారు. 283.02 ఎకరాల్లో ముడసర్లోవ పార్కు ఉంది. అక్కడ ఉన్న చెట్లు తొలగించకుండా, గాలి నాణ్యత మెరుగుపరిచే విధంగా జీవ వైవిధ్యం కాపాడేందుకు జీవీఎంసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా పార్కును పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ అంశం సభలో చర్చకు రాగా.. విపక్షాలు ఆందోళనకు దిగాయి. ప్రభుత్వ ఆస్తులు కాపాడాలి.. ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయవద్దంటూ విపక్ష కార్పొరేటర్లు నినాదాలు చేశారు. ముడసర్లోవ పార్కును పీపీపీకి ఇవ్వొద్దంటూ మేయర్ పోడియంను చుట్టుముట్టారు. అక్కడే బైఠాయించారు. దీంతో స్వపక్ష, విపక్షాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీనిపై మేయర్ మాట్లాడుతూ సభా మర్యాదలు కాపాడాలన్నారు. అనంతరం ఓటింగ్ నిర్వహించారు. 45 మంది సభ్యులు అనుకూలంగా చేతులెత్తడంతో ముడసర్లోవ పార్కును పీపీపీ కింద థీమ్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు మేయర్ ఆమోదం తెలిపారు.

జీ–20తో నగరాభివృద్ధి

జీ–20 సదస్సు, వైజాగ్ టెక్ సమ్మిట్, గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ వంటి శిఖరాగ్ర సమావేశాల నేపథ్యంలో సుమారు రూ.45 కోట్లతో నగర సుందరీకరణ, ఫుట్‌పాత్‌ల మరమ్మతులు, హాట్‌మిక్స్ పద్ధతిలో బీటీ రోడ్ల అభివృద్ధి, బీచ్‌ల సుందరీకరణ తదితర అంశాలను సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. ఎన్‌హెచ్–16 కూడలి నుంచి తాటిచెట్లపాలెం కూడలి మీదుగా రైల్వేక్లబ్ కూడలి వరకు రోడ్లకిరువైపులా రహదారుల సుందరీకరణ, జ్ఞానాపురం శ్మశానవాటిక నుంచి రైల్వేస్టేషన్ మీదుగా తెలుగుతల్లి వంతెన వరకు ఉన్న రహదారులపై థెర్మోప్లాస్టిక్ రోడ్డు మార్కింగ్ పెయింటింగ్, జీబ్రా క్రాస్ పెయింటింగ్, స్టడ్స్ ఏర్పాటు, తారురోడ్డు మరమ్మతులు, ఫుట్‌పాత్ నిర్మాణాలకు సభ్యులకు ఆమోదం తెలిపారు. 2022–23 ఏడాదికి రూ.1,24,98,309 అంచనా వ్యయంతో ఒప్పంద పారిశుధ్య కార్మికుల కోసం కొబ్బరి నూనె, సబ్బులు కొనుగోలు విషయమై కమిషనర్ తీసుకున్న నిర్ణయంపై కొంతసేపు చర్చ సాగిన ప్పటికీ.. సభ్యులు ఆమోదం తెలిపారు.



ముడసర్లోవ పార్కు అభివృద్ధికి ఆమోదం తెలుపుతున్న కార్పొరేటర్లు

ప్రభుత్వ నిధులతోనే 'జీ–20'పనులు

కౌన్సిల్ సమావేశంలో భాగంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు కమిషనర్ పి.రాజాబాబు వివరణ ఇచ్చారు. ప్రస్తుతం భూముల రీ సర్వే జరుగుతోందని.. దీని వల్ల ఎవరికి ఎంత భూమి ఉంది.. ప్రభుత్వ భూమి ఎంత? తదితర అంశాలు తెలుస్తాయన్నారు. చెత్త తరలించే వాహనాలు సరిగ్గా నడవడం లేదన్న సభ్యుల ఆరోపణలపై కమిషనర్ వివరణ ఇచ్చారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా ఏ వాహనం ఎక్కడ ఉంది? ఏ డ్రైవర్ ఎక్కడ ఉన్నాడు? తదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జీ–20 సదస్సుకు సంబంధించిన పనులకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే నిధులు వెచ్చిస్తుందన్నారు.

అభివృద్ధికి వ్యతిరేకం కాదు

12వ వార్డు హెల్త్‌సిటీ లేఅవుట్‌లో ఎంఎస్‌ఎఫ్–1కి ఎదురుగా ఉన్న రీ–క్రియేషనల్ ఏరియా వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్, సిట్టింగ్ బెంచ్‌లతో అభివృద్ధి అంశం సభ్యుల ఆమోదానికి రాగా.. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు స్పందించారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని.. అక్కడ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తే బాగుంటుందని చెప్పారు. దీనిపై సీపీఎం కార్పొరేటర్ గంగారావు మాట్లాడుతూ అక్కడి ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. దీంతో గాజువాక నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేటర్లు అభివృద్ధి అంతా అక్కడేనా? గాజువాక అభివృద్ధి వద్దా? అంటూ నినాదాలు చేశారు. అందుకు మేయర్ స్పందిస్తూ గాజువాకలో కూడా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఒక్క ప్రాంతానికే పరిమితం కాలేదని, ఆరిలోవ వంటి ప్రాంతాలు ఇంకా వెనుకబడి ఉండాలా అని మేయర్ ప్రతిపక్ష సభ్యులను ప్రశ్నించారు. దీంతో సభలో కొంత గందరగోళం నెలకొంది.

పూర్ణామార్కెట్ అభివృద్ధి ఇలా..

1.35 ఎకరాల విస్తీర్ణంలోని పూర్ణా మార్కెట్‌ను రూ.120 కోట్లతో అభివృద్ధి చేసేందుకు జీవీఎంసీ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో 6,422 చదరపు గజాల విస్తీర్ణం అభివృద్ధి చేయనున్నారు. ఐదు వేల చదరపు గజాలను మార్కెట్‌గా.. 1,422 చదరపు గజాలను వాణిజ్య ప్రాంతంగా అభివృద్ధి చేస్తారు. మొత్తం నాలుగు అంతస్తులు నిర్మిస్తారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్, మిగిలిన మూడు అంతస్తులను ఇప్పుడున్న శాశ్వత దుకాణాలు, తాత్కాలిక దుకాణాలకు కేటాయిస్తారు.

విశాఖపై 'సీత'కన్ను!

- రైల్వే జోన్ ఊసే లేదు..
- మెట్రో రైలు ప్రతిపాదనలు బుట్టదాఖలు
- 'భోగాపురాన్ని' విస్మరించిన ఆర్థిక మంత్రి
- స్టీల్‌ప్లాంట్‌కు రూ.683 కోట్లు
- పెట్రోలియం వర్సిటీకి రూ.168 కోట్లు
- వీపీఏకు రూ.337 కోట్ల కేటాయింపు
- కేంద్ర బడ్జెట్‌లో విశాఖకు మొండి చెయ్యి



సాక్షి, విశాఖపట్నం: కేంద్ర బడ్జెట్ అంటే ఎన్నెన్నో ఆశలు.. మరెన్నో ఆకాంక్షలు.. అందుకే ఈ బడ్జెట్‌లో తమకు, తమ ప్రాంతానికి మేలు జరుగుతుందని ఎంతగానో ఎదురు చూస్తారు. కానీ బుధవారం నాటి బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపై శీతకన్నే వేశారు. అరకొర కేటాయింపులతోనే సరిపెట్టారు. ఈ బడ్జెట్‌లో స్టీల్ ప్లాంట్‌కు రూ.683 కోట్లు, పెట్రోలియం విశ్వవిద్యాలయానికి రూ.168 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు. విశాఖ పోర్టు అథారిటీ (వీపీఏ)కి మాత్రం రూ.337.69 కోట్లు కేటాయించారు. గత ఏడాది బడ్జెట్‌లో వీపీఏకు రూ.158.39 కోట్ల కేటాయింపులు జరిగాయి. ఇక ఎన్నో ఆశలు పెట్టుకున్న వాటికి మాత్రం బడ్జెట్‌లో ఆర్థికమంత్రి కనికరం చూపలేదు. విశాఖకు దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ప్రకటించి నాలుగేళ్లు దాటింది. కానీ ఈ బడ్జెట్‌లో విశాఖ రైల్వే జోన్ జోలికే వెళ్లలేదు. ఈ బడ్జెట్‌లోనైనా రైల్వే జోన్‌కు నిధులు కేటాయిస్తారని గంపెడాశలు పెట్టుకున్న విశాఖ వాసులకు నిరాశ మిగిల్చారు. విశాఖకు కొత్తగా రైల్వే ప్రాజెక్టుల కేటాయింపూ లేదు. మెట్రో రైలు ప్రతిపాదనలను కూడా బుట్టదాఖలు చేశారు. ప్రతిష్టాత్మక భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి నిధుల కేటాయింపు పైనా ప్రస్తావన లేదు. సాధారణంగా కేంద్ర బడ్జెట్‌లో వెనబడిన జిల్లాల అభివృద్ధికి నిధుల కేటాయింపు జరుగుతుంది. ఈ బడ్జెట్‌లో వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలకు ఆ నిధుల కేటాయింపు ఉంటుందని తద్వారా విశాఖ అభివృద్ధికి దోహద పడుతుందని ఆశించారు. అయితే ఈ ఆశలపై కూడా మంత్రి నీళ్లు చల్లేశారు.

వీటిపైనే కొన్ని ఆశలు

ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ టూరిస్ట్ సర్క్యూట్స్ కింద ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఈ నిధులు మంజూరైతే విశాఖ నగరం, జిల్లాతో పాటు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పర్యాటక రంగం అభివృద్ధికి వీలుకానుంది. ఏకలవ్య పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, బోధన సిబ్బంది పెంపు వంటి వాటికి బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వడం చింతపల్లి, అరకుల్లో ఉన్న ఆయా స్కూళ్లకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. మరోవైపు కేంద్ర బడ్జెట్‌లో ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయంపై సీపీఐ ఆధ్వర్యంలో విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. విశాఖ పట్ల కేంద్ర వైఖరిపై మండిపడ్డారు.

వారికి మేలు



కేంద్ర బడ్జెట్ ఫీల్ గుడ్.. నో హార్మ్ బడ్జెట్.. ప్రధానంగా తయారీ రంగం వృద్ధికి అధిక ప్రాధాన్యం లభించింది. మొబైల్ పరికరాల దిగుమతి సుంకం తగ్గించడంతో వీటి తయారీ పెరిగి, ధర తగ్గుతుంది. తక్కువ ఆదాయ వర్గాలకు పన్ను తగ్గింపు, అధిక ఆదాయ వర్గాలకు సర్‌చార్జీల తగ్గింపుతో సమతుల్యత పాటించారు. ఎంఎస్ఎంఈలు వృద్ధి చెందే నిర్ణయాలతో కొత్త పరిశ్రమల ఏర్పాటై ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.

– ఆకుల చంద్రశేఖర్,
ఫౌండర్ పార్టనర్, సార్క్ అండ్ అసోసియేట్స్.

ఏఐకి ప్రాధాన్యం మంచిదే..



ఏఐ సెంటర్లను ఏర్పాటు చేయాలన్న కేంద్ర నిర్ణయం హర్షణీయం. దేశంలో 30 నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తుండడమూ ముదావహమే. అయితే 5 మిలియన్ల ఐటీ వర్క్‌ఫోర్స్ ఉన్నా 0.3 మిలియన్ల మంది మాత్రమే సముచిత నైపుణ్యాలతో ఉన్నారు. అన్ని నైపుణ్య రంగాల్లో ఒక మోడల్ పని చేయదు. 5జీ యాప్స్, కొత్త డాటా పాలసీతో డీప్ టెక్ పర్యావరణ వ్యవస్థకు సహాయకరంగా ఉంటుంది.

– శ్రీధర్ కొసరాజు, రాష్ట్ర అధ్యక్షుడు,
ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

ఇది ఎన్నికల బడ్జెట్!



మాట్లాడుతున్న సీఐఐ ప్రతినిధులు

సాక్షి, విశాఖపట్నం: కేంద్ర సాధారణ బడ్జెట్ ఎన్నికల బడ్జెట్‌లా ఉందని, ఇది పలు వర్గాలకు మేలు చేస్తుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఏపీ చైర్మన్ నీరజ్ సర్దా తెలిపారు. సీఐఐ ప్రతినిధులతో కలిసి ఆయన బుధవారం నగరంలోని ఓ హోటల్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రధానంగా పరిశ్రమలకు అనుకూలంగా ఉందని, స్థిరమైన సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని చెప్పా రు. మూల ధన వ్యయంలో 35 శాతం పెరుగుదల మౌలిక సదుపాయాల వృద్ధిని పెంచుతుందని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల పెంపుతో యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను పరిమితి రూ.7 లక్షలకు పెంచడంతో వేతన జీవులకు ఉపశమనం లభిస్తుందన్నారు. సీఐఐ ఏపీ వైస్ చైర్మన్ ఎం.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థను పెంపొందించే చర్యలను కేంద్ర ఆర్థికమంత్రి బడ్జెట్‌లో ప్రకటించడం మంచి పరిణామమని చెప్పారు. సీఐఐ తాజా మాజీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డి.తిరుపతిరాజు మాట్లాడుతూ భూ రికార్డుల డిజిటలీకరణ, వ్యవసాయ రుణ లక్ష్యం రూ.20 లక్షల కోట్లకు పెంపుతో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం లభిస్తుందన్నారు. సీఐఐ విశాఖపట్నం మాజీ చైర్మన్ డాక్టర్ వేగేశ్న వర్మ, ఏపీ స్టార్టప్స్ ప్యానల్ కో–కన్వీనర్ డీవీ ఫణీంద్ర, వైజాగ్ హాస్పిటల్ అండ్ క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ ఎండీ డాక్టర్ వి.మురళీకృష్ణ, సీఐఐ ఏపీ ఎడ్యుకేషన్ స్కిల్స్ ప్యానల్ కో–కన్వీనర్ ఎం.లక్ష్మి పాల్గొన్నారు.

జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా తులసీరాం




మళ్ల తులసీరాం

దాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా మళ్ల తులసీరాం నియమితులయ్యారు. బుధవారం నిర్వహించిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ బానాల సత్య సూర్య శ్రీనివాసరావు జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదుల పేర్లు ప్రతిపాదించగా, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి సహా పాలకవర్గం ఆమోదం తెలిపింది. జీవీఎంసీ ఆస్తుల పరిరక్షణలో భాగంగా 8 జోన్లలో 8 మంది న్యాయ సలహాదారులను ఎంపిక చేసేందుకు కౌన్సిల్ ప్రతిపాదించింది. వీరంతా ఏడాది పాటు జీవీఎంసీకి సేవలందిస్తారు. కాగా 15 ఏళ్ల పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న తులసీరాం కు విశాఖపట్నం బార్‌కౌన్సిల్‌లో సభ్యత్వం ఉంది.

నేటి నుంచి స్టాఫ్ నర్సుల నాల్గో విడత కౌన్సెలింగ్

మహారాణిపేట(విశాఖ దక్షిణ): మిగిలిన ఉన్న స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీ కోసం ఈ నెల 2, 3 తేదీల్లో నాల్గో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ డైరెక్టర్ డాక్టర్ ఉమా సుందరి తెలిపారు. మొత్తం 179 పోస్టులకు గానూ మూడు విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహించి 165 పోస్టులు భర్తీ చేసినట్లు చెప్పారు. నాల్గో విడత కౌన్సెలింగ్‌లో మిగిలిన 14 పోస్టులు భర్తీ చేస్తామన్నారు.

8వ వర్ధంతి



-: జననం :- 17-09-1945
-: నిర్యాణం :- 02-02-2015

కీ॥ శే॥ డాక్టర్ చలసాని రంగారావు
MBBS., DPSM (London)
Founder Chairman, Queen's NRI Hospital

భౌతికంగా మీరు లేకపోయినా మీ దివ్యరూపం మా మనసుల్లో సజీవంగానే ఉంది.
మీరు ఆ లోకంలో ఉన్నా... మీ దివ్య ఆశీస్సులు
మమ్మల్ని సరైన మార్గంలో నడిపిస్తునే ఉంటాయి.

డాక్టర్ చలసాని విజయలక్ష్మి (భార్య)
శ్రీమతి చెరుకూరి కమలాంబ (అత్తగారు)

డా॥ చలసాని శైలేష్ (కొడుకు)
డా॥ చలసాని ఉషా (కోడలు)
డా॥ చలసాని ఇషా (మనవరాలు)
డా॥ గడ్డిపాటి హిమబిందు (కూతురు)
డా॥ గడ్డిపాటి కిషోర్ (అల్లుడు)
డా॥ గడ్డిపాటి కరణ్ (మనవడు)
డా॥ గడ్డిపాటి కావ్య (మనవరాలు)
మరియు ఆసుపత్రి సిబ్బంది

Queen's NRI Hospital
A Unit of M/S Chalasani Hospitals Pvt.Ltd.
Visakhapatnam - Vizianagaram - Jagdalpur - Cheepurupalli - Bobbili

బడ్జెట్‌లో రైతులకు భరోసా లేదు

- చాంబర్ ఆఫ్ కామర్స్ ఏపీ అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్



మాట్లాడుతున్న కృష్ణప్రసాద్

సాక్షి, విశాఖపట్నం: కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ఆశించినంతగా ప్రాధాన్యం లేదని చాంబర్ ఆఫ్ కామర్స్ ఏపీ అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పంటలకు కనీస మద్దతు ధర పెంచి బడ్జెట్‌లో రైతుకు భరోసా కల్పిస్తారన్న ఆశలపై నీళ్లు చల్లడం అసంతృప్తి కలిగించిందన్నారు. ఎన్నికల వేళ పేద, మధ్య తరగతి వారికి మేలు చేసేలా బడ్జెట్ ఉంటుందని అంచనా వేశామని, కానీ సాధారణ ప్రయోజనాలే కల్పించారన్నారు. ఈ బడ్జెట్‌లో ఎంఎస్‌ఎంఈలకు కొంత ప్రోత్సాహం లభించిందని, కోవిడ్ సమయంలో సెక్యూరిటీ డిపాజిట్లను 95 శాతం చెల్లింపుల ప్రకటన చేయడం ఆ రంగానికి ఊరటనిచ్చే అంశమన్నారు. ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు ఎం.సుధీర్ మాట్లాడుతూ బడ్జెట్‌లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఎక్కువగా ప్రాధాన్యమిచ్చారన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర 140 డాలర్ల నుంచి 75 డాలర్లకు తగ్గినా చమురు ధరలు తగ్గించలేదన్నారు. సమావేశంలో విశాఖ అధ్యక్షుడు కేఆర్‌బీ ప్రకాష్, చార్టర్డ్ అకౌంటెంట్ ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు.



నవోదయ దరఖాస్తు గడువు పెంపు

కొమ్మాది: నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈనెల 8 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ సంజయ్ తెలిపారు. www.nvs.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 9వ తరగతిలో మిగులు సీట్ల కోసం ఈ నెల 11న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
India's Leading Fashion Retailer is Hiring Now
Fashion Assistants - 20
Cashiers - 05
Ware House Assistants - 02
Head Cashier - 02
Department Managers - 02
Tailors - 02
Location: VISAKHAPATNAM
Qualification: Minimum Intermediate & above
96760 58285, 94929 79227

IN THE HONORABLE COURT OF III[rd] - ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S No: 417/2022
Between:
Canara Bank (Erstwhile Syndicate Bank) Rep by its Branch Manager Ramatalkies Road, Visakhapatnam ...Plaintiff
And:
Ms Palla Ranjitha D/o Palla Narayana Rao and another ...Defendant
Court Notice
D1: Ms Palla Ranjitha D/o Palla Narayana Rao, D.No: 3-123/3, Shanthi nagar, Yendada, Visakhapatnam-530016.
Plaintiff filed the above suit against you for recovery of amount Rs 6,43,474.66 under two accounts and subsequent interest, costs. The above suit stands posted to 20-02-2023 for your appearance. The Honorable Court pleased to issue summon by substitute service by way of paper publication. You are therefore directed to appear on 20-02-2023 at 10.30 AM before the Honorable IIIrd-Additional Junior Civil Judge Visakhapatnam either in person or duly instructed counsel on your behalf, failing which the matter will be decided in your absence.
By Court Order
Date: 01.02.2023
N Sanni Babu
Advocate, Visakhapatnam

OFFICE OF THE SUPERINTENDENT, GOVERNMENT VICTORIA HOSPITAL FOR WOMEN AND CHILDREN, VISAKHAPATNAM
Tender Notification Rc.No.717/A1/2019, Date: 01-02-2023
SHORT TENDER NOTIFICATION FOR DIET SUPPLY
For Supply of diet for two years to the general patients, special diet under JSSK and to doctors as per G.O.Ms.No.309 HM&FW (H2) Dept., dated : 02-12-2022 and revised diet menu.
The tender schedule with specifications and terms and conditions will be issued separately for supply of diet on payment of Rs.2000/- for each tender schedule through Demand Draft from any Nationalised Bank in favour of Superintendent, Government Victoria Hospital, Visakhapatnam and available in this office (SI) seat from 02-02-2023 to 09-02-2023 on any working day from 11.00 A.M. to 4.00 P.M and last date for submission tender applications 10-02-2023 at 5.00 PM.
SUPERINTENDENT

మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

- రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్
- సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆలోచన అని.. అందులో భాగంగానే విశాఖను పరిపాలన రాజధాని చేస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. విశాఖ త్వరలోనే కార్యనిర్వాహక రాజధాని కాబోతోందని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను స్వాగతిస్తూ.. బుధవారం మద్దిలపాలెంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ లోపే విశాఖ రాజధాని కాబోతోందన్నారు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందన్నారు. అయితే విశాఖ ఒకటే రాజధానిగా ఉంటుందని.. మిగిలిన ప్రాంతాలను విస్మరిస్తున్నట్లు కొందరు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖ రాజధాని అయితే దేశంలోనే అత్యంత శక్తివంతమైన నగరంగా నిలుస్తుందన్నారు. మార్చిలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు, జీ-20 సమ్మిట్ రాష్ట్ర దిశాదశను మార్చనున్నాయని చెప్పారు. ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో మహిళలు ప్రశాంతంగా నివసించే నగరాల్లో విశాఖ కూడా ఉండటం ముదావహమని అన్నారు. మహిళలకు రాజకీయ సాధికారత కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే దక్కుతుందన్నారు. పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే తప్పకుండా నెరవేరుస్తారన్న నమ్మకం అందరిలోనూ ఉందన్నారు. విశాఖ పరిపాలన రాజధాని కావాలని వైఎస్సార్ సీపీ మొదటి నుంచి శాంతియుతంగా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాజధాని రావడం వల్ల కొత్త పరిశ్రమలు ఏర్పడి.. యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, సమన్వయకర్తలు కె.కె రాజు, అక్కరమాని విజయనిర్మల, నియోజకవర్గ పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేషన్ చైర్మన్లు కోలా గురువులు, జాన్ వెస్లీ, చొక్కాకుల లక్ష్మి, మధుసూదనరావు, పిల్లా సుజాత, మాధవీవర్మ, నగర మార్కెట్ కమిటీ చైర్మన్ ఆల్పా కృష్ణ, ముఖ్య నాయకులు రవిరెడ్డి, కొండా రాజీవ్ గాంధీ, మొల్లి అప్పారావు, అల్లంపల్లి రాజుబాబు, పేర్ల విజయచందర్, సతీష్ వర్మ, బోని శివరామకృష్ణ, శ్రీదేవి వర్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.



పద్మనాభంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి ఆశీలుమెట్టలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, శ్రేణులు స్వీట్లు పంచుకున్నారు. 31వ వార్డులో యల్లమ్మతోట దగ్గర వార్డు నాయకులు బాపు ఆనంద్ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.
- విశాఖ పశ్చిమ నియోజకవర్గం మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం జరిగింది.



సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, చిత్రంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, పార్టీ నాయకులు

- గాజువాక నియోజవర్గంలోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో స్వీటు పంచిపెట్టారు. సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఉక్కునగరంలో వైఎస్సార్ టీయూసీ ప్రతినిధి మస్తానప్ప ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి.
- భీమిలి నియోజకవర్గం పద్మనాభం, తగరపువలసలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

నేటి నుంచి స్కిల్‌హబ్‌లో వర్క్‌షాప్

కంచరపాలెం: అప్రెంటిస్‌షిప్ ప్రక్రియను సులభతరం చేయడం కోసం నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా 250కు పైగా వర్క్‌షాప్‌లను నిర్వహించనుంది. ఇందులో భాగంగా గురు,శుక్రవారాల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్కిల్‌హబ్‌లో వర్క్‌షాపు నిర్వహించనున్నట్టు అధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. ఐటీఐతో పాటు ఇతర ఒకేషనల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నామన్నారు.

Vehicle for sale

Vehicle No	Make	Model
AP31TE-5276	AL VIKING FBV-P	2015
AP31CH-9288	ECOSPORT 1.5D TDCI	2013

Contact. 9989500951
SHRIRAM FINANCE LTD

త్వరలో రేషన్‌లో చిరుధాన్యాలు

- గోధుమ పిండి పంపిణీ ప్రారంభం
- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

సీతమ్మధార: ఉత్తరాంధ్ర జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద రేషన్ కార్డుదారులకు గోధుమ పిండిని కిలో రూ.16 చొప్పున అందించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు రెండు కిలోలు చొప్పున గోధుమ పిండి పంపిణీ కార్యక్రమాన్ని నక్కవానిపాలెం 205 రేషన్ డిపోలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు రాగులు, జొన్నలు కూడా పంపిణీ చేయాలని కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. దీనిపై ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందని, ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు ఇవ్వాలని కోరుతున్నారన్నారు. దీంతో వ్యవసాయ శాఖ నుంచి కొనుగోలు చేసి వాటిని త్వరలోనే కార్డుదారులకు పంపిణీ చేసే కార్యక్రమానికి చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథ్, డీఎస్ఓ జి.సూర్యప్రకాష్, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు మొల్లి అప్పారావు, ఆర్ఐలు కె.మురళీకృష్ణ, భారతి, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి

సీఎం ఎక్కడి నుంచైనా పాలన చేయవచ్చు

ఎవరెన్ని కుట్రలు, కేసులు వేసినా మూడు రాజధానులు ఏర్పాటు తథ్యమని, త్వరలోనే విశాఖ నుంచి పాలన ప్రారంభమవుతుందని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తేల్చి చెప్పారు. ఈ అంశం న్యాయస్థానంలో ఉన్నప్పటికీ.. ముఖ్యమంత్రి ఎక్కడ నుంచైనా పాలన సాగించే అధికారం ఉంటుందని, దాన్ని ఎవరూ కాదనలేరని పేర్కొన్నారు. లోకేష్ పాదయాత్ర కోసం మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానంగా లోకేష్ కోసం మాట్లాడడం వేస్ట్ అని తేల్చేశారు. భాషా జ్ఞానం లేని, వార్డు మెంబర్‌గా కూడా గెలవని వ్యక్తి కోసం తాను మాట్లాడనన్నారు.

83.29% పింఛన్ల పంపిణీ



44వ వార్డులో పిల్లా వరలక్ష్మికి పింఛన్ అందిస్తున్న వలంటీర్ నరేష్, సచివాలయ కన్వీనర్ బషీర్



68వ వార్డులో దివ్యాంగ బాలుడికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కల్యాణి



44వ వార్డులో వృద్ధురాలు అశీనా భానుకు పింఛను అందజేస్తున్న వలంటీర్ బాషా, సచివాలయ కన్వీనర్ హీరా

వైఎస్సార్ పింఛన్ కానుకను వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. మొదటి రోజు జిల్లాలో 83.29 శాతం పంపిణీ పూర్తయిందని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభారాణి తెలిపారు. జిల్లాలోని 1 లక్ష 60వేల మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం రూ.44.92 కోట్లు కేటాయించిందన్నారు. బుధవారం రాత్రి 7 గంటల సమయానికి 1లక్ష 32వేల మందికి పింఛన్లు పంపిణీ చేశారని, ఈ నెల 5వ తేదీ నాటికి లబ్ధిదారులందరికీ పింఛన్లు అందజేస్తామని ఆమె చెప్పారు.

– మహారాణిపేట(విశాఖ దక్షిణ)

380 మత్తు ఇంజక్షన్ల స్వాధీనం

అల్లిపురం(విశాఖ దక్షిణ): మత్తు పదార్థాలు సరఫరా జరుగుతున్నట్టు అందిన సమాచారం మేరకు సీపీ సీహెచ్.శ్రీకాంత్ ఆదేశాలతో సెబ్ జాయింట్ డైరెక్టర్ బమ్మిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహారాణిపేట పోలీసులు అల్లిపురం మార్కెట్ ప్రాంతంలో బుధవారం దాడులు నిర్వహించారు. నిందితుడు బోద శ్రీను అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, ఆయన వద్ద నుంచి 380 పెంటాజోసిన్ లైసిన్ లాక్టేట్ ఇంజక్షన్లు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. కోల్‌కతాకు చెందిన దుర్గాప్రసాద్ వద్ద నుంచి ఈ మత్తు ఇంజక్షన్లను శ్రీను కొనుగోలు చేసినట్టు గుర్తించారు. ఒక్కో ఇంజక్షన్ రూ.70కి కొనుగోలు చేసి రూ.200కు విక్రయిస్తున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. ఈ సందర్భంగా సెబ్ జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల సరఫరాపై సెబ్ అధికారులు మరింత కఠినంగా వ్యవహరించనున్నట్టు స్పష్టం చేశారు. ఈ కేసు విషయంలో కీలక పాత్ర పోషించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ బి.శ్రీనాథుడు, సెబ్ సిటీ టాస్క్‌ఫోర్స్ సీఐలు కల్యాణి, చౌదరి, కరణం సురేష్, తదితరులను ఆయన అభినందించారు.



సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్న మత్తు ఇంజక్షన్లు

సీఎంఎస్‌తో దోషులకు వేగంగా శిక్షలు

దొండపర్తి(విశాఖ దక్షిణ): న్యాయస్థానాల్లో దోషులకు వేగంగా శిక్షలు పడే విధంగా సమగ్రమైన ఆధారాలతో పాటు వాటిని అవసరమైన సమయంలో కోర్టుకు సమర్పించేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. అన్ని సదుపాయాలతో ఆధునీకరించిన కోర్టు మానిటరింగ్ సిస్టం(సీఎంఎస్) కార్యాలయాన్ని సీపీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సీఎంఎస్ సిబ్బందితో మాట్లాడుతూ కోర్టులో కన్విక్షన్ రేట్ పెంచాలని సూచించారు. సిబ్బంది మరింత నిబద్ధతతో పనిచేసేందుకు వీలుగా ఆధునిక వసతులతో కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరూ సాంకేతికత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రతి కేసు పూర్తి సమాచారం కంప్యూటర్‌లో నిక్షిప్తమై ఉండాలని, ఒక్క క్లిక్‌తో అవసరమైన సమయంలో బయటకు తీసే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రతి నెల శిక్షల శాతంలో పెరుగుదల కనిపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీపీ-1 సుమిత్ సునీల్ గరుడ్, డీసీపీ(క్రైం) జి.నాగన్న, డీసీపీ-2 కె.ఆనందరెడ్డి, ఏడీసీపీ(సిటీ ఏఆర్) కె.సుబ్రహ్మణ్యం, ఏడీసీపీ(క్రైం) డి.గంగాధరం, ఏడీసీపీ(అడ్మిన్) ఎం.ఆర్.కె.రాజు, ఆర్ఐ(అడ్మిన్) బి.సీతారామ్, హార్బర్ సీఐ పి.శోభన్‌బాబు పాల్గొన్నారు.

4న మెగా జాబ్‌మేళా

గాజువాక : పది ఎంఎన్‌సీ కంపెనీల్లో 300 ఉద్యోగాల భర్తీకి ఈనెల 4న మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి కల్పనాధికారి సుబ్బిరెడ్డి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు వికాస్‌నగర్‌లోని ప్రభుత్వ ఐటీఐలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. ఫైజర్, కాన్సెంటిక్స్, యోకోహామా టైర్స్, డెక్కన్ కెమికల్, అపోలో ఫార్మసీ, జయభేరి ఆటోమేటివ్, నోవెల్ పేటెంట్ సర్వీసెస్, గ్లోబల్ బయోమెడికల్ ఇండియా, బిగ్ బాస్కెట్, ఏసీటీ ఫైబర్‌నెట్ కంపెనీలు ఈ ఇంటర్వ్యూల్లో పాల్గొంటాయన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు జీతం, ఇతర సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. 18-40 ఏళ్ల వయసు ఉండి, టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్, ఐటీఐ, డిప్లమో ఉత్తీర్ణులు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఎంపికైనవారు విశాఖ, పరవాడ, గాజువాక ప్రాంతాలలో పని చేయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 90147 72885, 92925 53352లో సంప్రదించవచ్చు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

HOUSE FOR SALE
■ పాయకరావుపేట మండలం, శ్రీరాంపురం మెట్ట, అంబేద్కర్ విగ్రహం దగ్గర, డో.నెం. 4-48లో గల 174.80 చ॥గ॥లలో గల రెండు అంతస్థుల ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. ఫోన్ : 99664 40843, 99664 40636 [R-1234325]

PLOT FOR SALE
■ దువ్వాడకి 9 కి.మీ లో 150, 200, 300 గజాలు 10 బిట్లు గలవు. గజం 5 వేలు, ఉడా బిట్లు గజం 7 వేలు, డైరెక్ట్ పార్టీ. ఫోన్ : 73864 14017 [V- 778228]

Services

MARRIAGE SERVICE
■ అన్ని కులముల వారికి 59 రోజుల్లో మొదట / ద్వితీయ వివాహములు చూడబడును. ముందుగా ఎటువంటి ఫీజు అవసరం లేదు. షరతులు వర్తిస్తాయి. ఫోన్: 89776 36484 /85 [V- 6459]

OLD AGE HOME
■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 775092]
■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్: 98482 99968, 98487 99968 [V-11434]

Wanted

■ రామ టాకీస్ ఏరియా ఆఫీస్‌లో గ్రాఫిక్ డిజైనర్ కావలెను, ఫోటో షాప్, పేజ్ మేకర్, కోరల్‌డ్రా అనుభవం ఉన్న డిజైనర్ కావలెను. జీతం : 15K to 25K ఫోన్ : 81253 60910 [V- 776982]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779873]
■ D.T.P. (T/E) Computer Operators, Telecallers, Receptionist, Mrk Executives, Office Asst, Reporters at Seethampeta. Age : upto 50yrs. Cont : 83417 91071 [V-3603]

CHANGE OF NAME
I, Tetala Sridhar Reddy S/o T.Brahma Reddy, Residing at D.No.11-30-4/1, Sivaji Nagar, Kanithi Road, Gajuwaka, VSP. I have Changing my Name from TETALI SRIDHAR REDDY (Old Name) to TETALA SRIDHAR REDDY (New Name) Henceforth I am Called as TETALA SRIDHAR REDDY (New Name) for all future purposes.

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు జనరల్ మేనేజర్స్ (M/F) కావలెను. అర్హత : MBA, MCA, ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి : లత : 99491 29054, 89197 52138 [V-1751]
■ ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు స్త్రీ . పురుషులు కావలెను. మరియు వంట మాస్టార్ కావలెను. ఫోన్: 81794 39944 [V- 4009]
■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227 [G-779866]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 16K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 7569955551, 9848571888. [H-786829]
■ ఈవెంట్ మెనేజ్‌మెంట్ లో వర్క్ చేయడానికి ఫీమేల్ స్టాఫ్ అ.కా.ను. జీ. 25K to 39K ఇంట్రెస్టెడ్ ఉన్నవారు రెస్యూమ్ పంపండి వాట్సాప్ 6281159171. [HA-28601]
■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-10072]

www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి.

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ / MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001. ఫోన్ నెంబర్: 0891-2537792/82, మొబైల్ నెంబర్: 8919518082, 9324517291, ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగా/సాంకేతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తుల ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): 1) మెస్సర్స్ శ్రీ ఇన్‌ఫ్రాటెక్, రిజిష్టర్డు ఆఫీసు: ఎమ్ఐజి-1, ఎస్ఎఫ్ఎస్-II, 119, రత్నగిరి హౌసింగ్ బోర్డు కాలనీ, పిఎమ్ పాలెం, విశాఖపట్నం-530041, 2) శ్రీమతి వి. జయశ్రీ లక్ష్మి (పార్టనర్), భర్త: శ్రీ వి.ఎస్. శివాజీరాజు, ఫ్లాట్ నెం .110, సెక్టారు-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం- 530017, 3) శ్రీ వేగేశ్న రాకేష్ వర్మ (పార్టనర్), తండ్రి: వి ఎస్ శివాజీ రాజు, ఫ్లాట్ నెం. 110, సెక్టారు-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం- 530017, 4) శ్రీ. వేగేశ్న సుబ్రహ్మణ్య శివాజీ రాజు (పార్టనర్), తండ్రి: శ్రీ వి. వి.ఎస్. సూర్యనారాయణరాజు, ఫ్లాట్ నెం. 110, సెక్టారు-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం- 530017, 5) శ్రీ. వేగేశ్న శృతి (పార్టనర్), తండ్రి: శ్రీ వి ఎస్ శివాజీ రాజు, ఫ్లాట్ నెం. 110, సెక్టారు-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం- 530017, 6) శ్రీమతి. వి జయశ్రీ లక్ష్మి (హామీదారు), భర్త: శ్రీ వి ఎస్ శివాజీ రాజు, ఫ్లాట్ నెం. 110, సెక్టారు-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం- 530017, 7) వేగేశ్న రాకేష్ వర్మ (హామీదారు), తండ్రి: శ్రీ వి ఎస్ శివాజీ రాజు, ఫ్లాట్ నెం.110, సెక్టారు-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం- 530017, 8) శ్రీ. వేగేశ్న సుబ్రహ్మణ్య శివాజీ రాజు (హామీదారు), తండ్రి: శ్రీ వి. వి.ఎస్. సూర్యనారాయణరాజు, ఫ్లాట్ నెం. 110, సెక్టారు-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం- 530017, 9) శ్రీ. వేగేశ్న శృతి (హామీదారు), తండ్రి: వి ఎస్ శివాజీ రాజు, ఫ్లాట్ నెం.110, సెక్టారు-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం- 530017 నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తేది.31.12.2022 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,63,91,663.34 పై. (అక్షరాల ఒక కోటి అరవై మూడు లక్షల తొంభై ఒక్క వేల ఆరు వందల అరవై మూడు రూపాయలు మరియు ముప్పై నాలుగు పైసలు) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 23.02.2023 న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం, వార్డు నెం. 25, బ్లాక్ నెం.4, టిఎస్ నెం. 46, సీతాపురం అప్రూవ్డ్ ప్లాన్ లేఅవుటు, డోర్ నెం. 9-39-4, అసెస్‌మెంట్ నెం. 41145 మరియు ఎలక్ట్రికల్ సర్వీసు కనెక్షన్ నెం. 20896, మున్సిపల్ వాటర్ కనెక్షన్ నెం. 41093, ఫ్లాట్ నెం.28 ఎమ్‌జి నందు వేగేశ్న సుబ్రహ్మణ్య శివాజీ రాజు, తండ్రి: వెంకట సత్య సూర్యనారాయణ రాజు పేరున గల 500 చ॥గజాల స్థలం / భూమి. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.29 ఎమ్‌జి సీతాపురం లేఅవుటు - కొలత 90 అ॥, పడమర: ఫ్లాట్ నెం.27 – కొలత 90 అ॥, ఉత్తరం: ఫ్లాట్ నెం. 19 మరియు 20 – కొలత 50 అ॥, దక్షిణం: 40 అ॥ల రోడ్డు – కొలత 50 అ॥. (సేల్ డీడ్ నెం. 956/1998, తేది: 03.04.1998)	రిజర్వు ధర: రూ. 4,50,00,000/- (అక్షరాల నాలుగు కోట్ల యాభై లక్షల రూపాయలు) ధరావత్తు: రూ. 45,00,000/- (అక్షరాల నలభై ఐదు లక్షల రూపాయలు) బిడ్ పెంపుదల: రూ. 5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు)

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 27.01.2023
స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001. ఫోన్ నెంబర్: 0891-2537792/82, మొబైల్ నెంబర్: 8919518082, 9324517291, ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగా/సాంకేతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తుల ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): M/s. ఓజర్ట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిష్టర్డు ఆఫీసు: ఇందర్ మాన్షన్ బిల్డింగ్, 2వ అంతస్తు నెం.1, ఎ.టి. రోడ్డు, తిన్సుకియా-786125, అస్సాం. కార్పొరేట్ ఆఫీసు: డి.నెం. 9-29-6, బాలాజీ మంగళగిరి ఛాంబర్స్, విఐపి రోడ్డు, సిరిపురం, విశాఖపట్నం-530003, తనఖాదారులు మరియు హామీదారులు: (1) శ్రీ రాజీవ్ అగర్వాల్, డి.నెం. 4-69-27, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017, (2) శ్రీ నిధి అగర్వాల్, డి.నెం. 4-69-27, మెయిన్ రోడ్డు, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017, (3) మెస్సర్స్ ట్రూఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిష్టర్డు ఆఫీసు: 9-19-56/3, 2వ అంతస్తు పైన, ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తేది.31.12.2022 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,57,38,245.12 పై. (అక్షరాల ఒక కోటి యాభై ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మరియు పన్నెండు పైసలు) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 23.02.2023 న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల
విశాఖపట్నం, వాల్తేరు, విఐపి రోడ్డు, సిరిపురం జంక్షన్, ప్లాట్ నెం. 43 & 44, సమీప డోర్ నెం. 9-14-4, టి.ఎస్.నెం. 68/3, బ్లాక్ నెం. 7, కమర్షియల్ ఫ్లాట్స్, బాలాజీ మంగళగిరి ఛాంబర్స్, 3వ అంతస్తులో మొత్తం 3050 చ॥అ॥ విస్తీర్ణంతో మెస్సర్స్ ట్రూఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున గల ఫ్లాట్ నెంలు. 4సి1, 4సి2, 4డి1, 4డి2. (1). ఆఫీసు స్పేస్ నెం. 4సి1 హద్దులు: తూర్పు: సెట్ బ్యాక్, దక్షిణం: సెట్ బ్యాక్, పడమర: ఆఫీసు స్పేస్ నెం. 4బి, ఉత్తరం: ఆఫీసు స్పేస్ నెం. 4సి2, పైన: ఆఫీసు స్పేస్ నెం. 5డి, క్రింద: ఆఫీసు స్పేస్ నెం.3సి. (2). ఆఫీసు స్పేస్ నెం. 4సి2 హద్దులు: తూర్పు: సెట్ బ్యాక్, దక్షిణం: ఆఫీసు నెం. 4సి1, పడమర: ఆఫీసు స్పేస్ నెం. 4బి, ఉత్తరం: ఆఫీసు స్పేస్ నెం. 4డి, పైన: ఆఫీసు స్పేస్ నెం. 5ఇ, క్రింద : ఆఫీసు స్పేస్ నెం.3సి. (3). ఆఫీసు స్పేస్ నెం. 4డి1 హద్దులు: తూర్పు: సెట్ బ్యాక్, దక్షిణం: ఆఫీసు నెం. 4సి2, పడమర: ఆఫీసు స్పేస్ నెం. 4బి, ఉత్తరం: ఆఫీసు స్పేస్ నెం. 4డి2, పైన: ఆఫీసు స్పేస్ నెం. 5ఎఫ్, క్రింద : ఆఫీసు స్పేస్ నెం.3సి. (4). ఆఫీసు స్పేస్ నెం. 4డి2 హద్దులు: తూర్పు: సెట్ బ్యాక్, దక్షిణం: ఆఫీసు నెం. 4డి1, పడమర: ఆఫీసు స్పేస్ నెం. 4బి, ఉత్తరం: ఆఫీసు స్పేస్ నెం. 4ఇ, పైన: ఆఫీసు స్పేస్ నెం. 5ఎఫ్, క్రింద: ఆఫీసు స్పేస్ నెం.3సి. స్థలానికి హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.45, పడమర: 30 అ॥ మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 40,41,42, దక్షిణం: 80 అ॥ ట్రావెలర్స్ బంగ్లా రోడ్డు. (ఆఫీస్ స్పేస్-4సి1 సేల్ డీడ్ నెం. 2495/2000, ఆఫీసు స్పేస్-4సి2 సేల్ డీడ్ నెం. 2514/2000, ఆఫీసు స్పేస్-4డి1 సేల్ డీడ్ నెం. 2604/2000, ఆఫీసు స్పేస్-4డి2 సేల్ డీడ్ నెం. 2640/2000).	రిజర్వు ధర: రూ. 2,27,61,000/- (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఏడు లక్షల అరవై ఒక్క వేల రూపాయలు) ధరావత్తు: రూ.22,76,100/- (అక్షరాల ఇరవై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఒక వంద రూపాయలు) బిడ్ పెంపుదల: రూ. 2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు)

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 27.01.2023
స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి.అన్నయ్య (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80999 28505, ఇ-మెయిల్ ఐడి : sbi.10077@sbi.co.in. ఆస్తి తనిఖీ కొరకు : 82494 83472

ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు : శ్రీ తమ్మిన నాయుడు, తండ్రి. టి. అప్పారావు మరియు శ్రీమతి తమ్మిన పార్వతి, భర్త. శ్రీ టి. నాయుడు, డి.నెం.27-3-108/2, హనుమాన్ నిలయం, ఆఫీసియల్ కాలనీ, శ్రీనగర్, విశాఖపట్నం జిల్లా-530026. వేరొక చిరునామా : శ్రీ తమ్మిన నాయుడు, తండ్రి. టి. అప్పారావు మరియు శ్రీమతి తమ్మిన పార్వతి, భర్త. శ్రీ టి. నాయుడు, ఫ్లాట్ నెం.104, భావన హైట్స్, గ్రామీక్ నగర్, చినగంట్యాడ, గాజువాక, విశాఖపట్నం-530026. (ఎస్.బి.ఐ.రియాల్టీ హోమ్ లోన్ అకౌంట్ నెం.35733994523).
డిమాండు నోటీసు తేది : తేది.30-04-2018 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.30.04.2018 నాటికి రూ.38,99,655/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.01.05.2018 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మినహాయించుకొని.
ప్రస్తుత బకాయి మొత్తం : తేది.30.01.2023 నాటికి రూ.56,04,093/- (అక్షరాల యాభై ఆరు లక్షల నాలుగు వేల తొంభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.31.01.2023 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు (ఆస్తి ఐడి నెం : SBIN200043283194)
విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం మరియు పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యొక్క అధికార పరిధి, ప్రస్తుతం గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం, చినగంట్యాడ గ్రామం, పట్టా నెం.444, సర్వే నెం.161/12 లోని 350 చ॥గ॥లు లేదా 292.64 చ॥మీ॥లు విస్తీర్ణంతో గల స్థలం శ్రీ తమ్మిన నాయుడు, తండ్రి. టి. అప్పారావు మరియు శ్రీమతి తమ్మిన పార్వతి, భర్త. శ్రీ టి. నాయుడు గార్లకు చెందినది. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1144/2016, తేది.27.04.2016 ప్రకారం). హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : రోడ్డు, పడమర : ఎం. వెంకటరమణ గారికి చెందిన ఖాళీ స్థలం, ఉత్తరం : శ్రీ గొండేసి శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులకు చెందిన మిగిలిన ఆస్తి.

రిజర్వు ధర : రూ.1,10,25,000/- ధరావత్తు : రూ.11,02,500/- బిడ్ పెంపుదల : రూ.20,000/-
ఇ-వేలం తేది : 28-02-2023 సమయం : ఉ॥ 12.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది.03-02-2023 నుండి 24-02-2023 వరకు ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices. లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi టోల్ ఫ్రీ ఫోన్ నెం.033-22901004 ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమచేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తము MSTC's బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారము వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయము పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి ను సాధ్యమైనంత త్వరగా జమచేసుకోవాలని సూచించటమైనది.
తేది : 01-02-2023, ప్రదేశం : విశాఖపట్నం
సం/-అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా